పీజీ కోర్సుల వన్‌టైమ్ చాన్స్ పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని పీజీ కోర్సుల వన్ టైం చాన్స్ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ తదితర కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ వన్ టైం చాన్స్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 18 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

డిగ్రీ కోర్సుల పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఓయూ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ (రెగ్యులర్), బీబీఏ (బిజినెస్ అనాలటిక్స్), బీబీఏ (రిటైల్ ఆపరేషన్స్), బీబీఏ (లాజిస్టిక్స్), బీబీఏ(ఫ్యాషన్ మేనేజ్‌మెంట్), బీబీఏ (ఫ్యాషన్ డిజైన్ మేనేజ్‌మెంట్) తదితర కోర్సుల నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 8 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

ఎంఈడీ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియాయూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఈడీ పరీక్ష ఫీజును స్వీకరిస్తున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈనెల 25లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుముతో 28 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని, పూర్తి వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని ఆయన తెలిపారు.

అర్హులందరికీ నిధులు మంజూరు చేయాలి

● సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహా తదితరులు

చిక్కడపల్లి, మార్చి 17: సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సాయంత్రం గాంధీనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువ నాయకుడు ముఠా జయసింహాతో కలిసి సీఎంఆర్ఎఫ్ నుంచి 19 మందికి మంజూరైన రూ .7,20,000 విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే వేలాదిమంది కుటుంబాలను సీఎం సహాయనిధి ద్వారా ఆదుకున్నామన్నారు. పేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి భరోసా అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాంనగర్, ముషీరాబాద్, కవాడిగూడ, అడిక్‌మెట్ డివిజన్ల అధ్యక్షులు శంకర ముదిరాజ్, కొండ శ్రీధర్ రెడ్డి, వల్లల శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు ముఠా నరేశ్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, సాయికృష్ణ, రాజేశ్, కరీక కిరణ్, శ్రీధర్‌చారి, రాజశేఖర్‌గౌడ్, సత్యనారాయణ, గడ్డమీద శ్రీనివాస్, వివేక్ ,చందు, బన్నీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమానత్వం సాధిస్తే.. భారత్‌కు తిరుగులేదు!

● రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, జాతీయ అధ్యక్షుడు వినయ్ పత్రాలే, నిపిడ్ డైరెక్టర్ బీవీ రామ్‌కుమార్ తదితరులు

బొల్లారం, మార్చి 17: ఆర్థికంగా ఉన్న వారు పేదలను చేరదీసి సమానత్వంతో భిన్నత్వాలను పారద్రోలితే ప్రపంచ దేశాల్లో భారతదేశం ఎదురులేని శక్తిగా నిలుస్తుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. సోమవారం బోయిన్‌పల్లిలోని దివ్యాంగుల జాతీయ మేధో సాధికారత సంస్థ(నిపిడ్)లో భారత్ భారతి(ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్) అనే ప్రత్యేక జాతీయ సమైక్యత కార్యక్రమాన్ని భారత్ కళా సంఘం నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ, జాతీయ అధ్యక్షుడు వినయ్ పత్రాలే, చెన్నై శ్రీకాశ సుధా తెలుగు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బి. శ్రీనివాస్, నిపిడ్ డైరెక్టర్ బీవీ రామ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. దేశంలో భిన్న సంస్కృతులు, ఆచార సాంప్రదాయాలు ఉన్నప్పటికీ ప్రజలంతా ఏకతాటిపై నడుస్తారని అన్నారు. మన ఆచారాలు ప్రతి దాంట్లోనూ ఒక సందేశం ఉంటుందన్నారు. దీపం వెలిగిస్తే నెగిటివ్ ఆలోచనలు పోయి పాజిటివ్‌గా ఆలోచిస్తారని, ఓంకార నాదంలోనూ ఇతర ఆచారాల్లోనూ ఎంతో ప్రాముఖ్యత సందేశం ఉంటుందన్నారు. వాటిని గౌరవిస్తూ ముందుకు నడవాలని సూచించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులు, కళాకారులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో భారత్ భారతి సంస్థ ప్రతినిధులు హరికుమార్, అమితా రాణి, దేవకీతార, మీనాక్షి విద్యార్థుల తల్లిదండ్రులు, నీపిడ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 17 : ఓయూ పరిధిలోని ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆగస్టులో జరిగిన ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాక్ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవాలని తెలిపారు

'వాసవి' లో సోలార్ ప్లాంట్ ప్రారంభం

ఖైరతాబాద్, మార్చి 17: ఖైరతాబాద్‌లోని వాసవి సేవా కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌ను వాసవి గ్రూప్ చైర్మన్ అండ్ మేనిజింగ్ డైరెక్టర్ యర్రం విజయ్‌కుమార్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం బీటెక్, బీఫార్మా, ఎంబీబీఎస్, బీడీఎస్, ఎంటెక్, ఎంబీఏ చదువుతున్న 180 మంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉపకారవేతనాలను అందజేశారు.

విద్యారంగానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలి

● ఆప్ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్

కవాడిగూడ, మార్చి 17: రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. దోమలగూడలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. ధనిక రాష్ట్రంగా చెప్పుకునే తెలంగాణలో విద్యారంగం దేశంలోనే చివరి స్థానంలో ఉండటం బాధాకరమన్నారు. విద్యారంగ ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో విద్యకు అధిక నిధులను కేటాయించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల మౌళిక వసతులను కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రొఫెసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. రాష్ట్రంలో 90శాతానికిపైగా ఉన్న అట్టడుగు వర్గాలు అభివృద్ధి పథంలో పయనించాలంటే విద్యకు అధిక నిధులను కేటాయించాలని అన్నారు. స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలన్నారు. రాష్ట్ర విద్యా కమిషన్ రిపోర్ట్‌ను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మహనీయులలో అగ్రగణ్యుడు దున్న ఇద్దాసు

ఇద్దాసు సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఆచార్య కొలకలూరి ఇనాక్

కవాడిగూడ, మార్చి 17 : సాహిత్యం.. సంస్కృతి.. సామాజిక సమైక్యత కోసం కృషి చేసిన మహనీయులలో అగ్రగణ్యుడు దున్న ఇద్దాసు అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో సోమవారం 'ఎందరో మహానుభావులు మధురస్మృతులలో' భాగంగా తొలి దళిత కవి, తెలంగాణ వేమన దున్న ఇద్దాసు సంస్మరణ సభ జరిగింది. గానసభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొని మాట్లాడారు. ఆచార్య బిరుదరాజు రామరాజు వంటి పరిశోధకులు ఇద్దాసును మాదిగ మహాయోగిగా కీర్తించారని అన్నారు. సుంకిరెడ్డి నారాయణరెడ్డి వంటి చరిత్రకారులు, సాహిత్య రచయితలు ఇద్దాసును తొలి దళిత కవిగా గుర్తించారన్నారు. అచలయోగిగా, సంకీర్తనాకారుడిగా, తత్వకవిగా ప్రసిద్ధుడైన దున్న ఇద్దాసు అట్టడుగు కులాలలో చైతన్యానికి బాటలు వేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో కళాపోషకులు వడ్లకొండ వెంకట్‌రావు, నటులు జంగయ్యగౌడ్, గానసభ కమిటీ సభ్యులు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డుగోడను కూల్చివేసిన హైడ్రా అధికారులు

బండ్లగూడ, మార్చి 17: కాలనీల మధ్య అడ్డుగా ఉన్న గోడను హైడ్రా అధికారులు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి కూల్చివేశారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫార్చ్యూన్ మేడ్ హౌస్ కాలనీ, హర్షిత కాలనీకి మధ్యలో ఉన్న అడ్డుగోడను తొలగించాలని కాలనీవాసులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులతో క లిసి రోడ్డు మధ్యలో ఉన్న గోడను తొలగించారు. దాంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు

రంజాన్ ఒక్క రోజు ఉపవాస దీక్ష



ఉపవాస దీక్షను విరమిస్తున్న మైనార్టీ నాయకుడు మహమ్మద్ యాసిన్ తదితరులు

బొల్లారం, మార్చి 17: రంజాన్ మాసంలో భాగంగా కంటోన్మెంట్ రెండో వార్డుకు చెందిన బీఆర్ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ యాసిన్ తెలంగాణ భవన్‌లో గత 15 ఏండ్లుగా ఒక్క రోజు ఉపవాస దీక్ష చేస్తున్నారు. సోమవారం రంజాన్ మాసం 15వ రోజున యాసిన్ ఉపవాస దీక్ష చేశారు. ఈ సందర్భంగా యాసిన్ మాట్లాడుతూ.. 15 సంవత్సరాలుగా తెలంగాణ భవన్‌లో హిందూ- ముస్లిం బాయీ బాయీ అనే సంకల్పంతో దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పార్టీ భవనంలో ప్రతి ఏటా ఒకరోజు ఉపవాస దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని మతాలను సమానంగా గౌరవించడం బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు.

నాలా బ్లాకేజీని పరిశీలించిన కార్పొరేటర్

ఏఆర్కే నగర్‌లో నాలా బ్లాకేజీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ కంది శైలజాశ్రీకాంత్, అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 17 : బౌద్ధనగర్ డివిజన్‌లోని ఏఆర్కే నగర్‌లో ఏర్పడిన నాలా బ్లాకేజీని స్థానిక కార్పొరేటర్ కంది శైలజాశ్రీకాంత్, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుభాష్ ఇతర అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. నాలాలో చెత్త, ధర్మకోల్, ఇతర వస్తువులు ఉన్న ట్లు గుర్తించారు. ధర్మకోల్ ఎక్కడ నుంచి వస్తుందో గుర్తించి ఆ షాప్‌నకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా క్లీనింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఆమె వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందజేత

ఎలక్ట్రిక్ ఆటోను, కృత్రిమ అవయవాలను అందజేసిన శ్రీవత్స నృసింహ పాలపర్తి మోరంపూడి ఫౌండేషన్ ప్రతినిధులు

బన్సీలాల్ పేట్, మార్చి 17 : పద్మారావు నగర్‌లోని శ్రీవత్స నృసింహపాలపర్తి మోరంపూడి ఫౌండేషన్ కా ర్యాలయ ఆవరణలో సోమవారం దివంగత పాలపర్తి వెంకటేశ్వర్లు వర్ధంతిని పుర స్కరించుకుని పలువురు దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అంద జేశారు. ము గ్గురికి వీల్‌చైర్లు, ఒకరికి కమోడ్‌తో కూడిన వీల్‌చైర్, ఒకరికి ఎడమకాలు, మరొకరికి కృత్రిమ, మరో ఇద్దరికీ కాలిపర్లను అందజేశారు. అనంతరం విష్ణుభోట్ల సౌభాగ్యలక్ష్మి 100వ పుట్టినరోజు సందర్భంగా ఆమె కుటుంబసభ్యులు సమకూర్చిన నూతన ఎలక్ట్రిక్ ఆటోను జనహిత సేవా ట్రస్ట్, జానకి జీవన్ మానసిక దివ్యాంగుల పాఠశాలకు విరాళంగా అందజేశారు. తమకు చేయూతనందించిన దాతలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీవత్స నృసింహ పాలపర్తి మోరంపూడి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పాలపర్తి రమేశ్, జనహిత సేవాట్రస్ట్, మేనేజింగ్ ట్రస్టీ నరసింహమూర్తి, సౌభాగ్యలక్ష్మి మనవరాలు డాక్టర్ జే. అనుపమ, సభ్యులు పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడుతున్న చైన్‌మెన్లపై చర్యలు తీసుకోవాలి

బేగంపేట్, మార్చి 17 : జీహెచ్ఎంసీ సికింద్రాబాద్, బేగంపేట్ సర్కిళ్ల పరిధిలో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అవినీతికి పాల్పడుతున్న కొందరు చైన్‌మెన్‌లపై చర్యలు తీసుకోవాలని దళిత చైతన్య సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ సోమవారం ప్రజావాణిలో అధకారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన బేగంపేట్‌లో ఆయన మాట్లాడుతూ బేగంపేట్, సికింద్రాబాద్ సర్కిళ్ల పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, ఇందుకు టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లో విధులు నిర్వర్తించే చైన్మెన్లే కారణమని ఆరోపించారు. ఎక్కడెక్కడ నిర్మాణాలు జరుగుతున్నదీ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉన్నతాధికారులకు తెలియపరచాల్సిన చైన్‌మెన్లు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నారన్నారు. నిర్మాణదారులతో లోపాయికారి ఒప్పందాలు చేసుకుని అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఒకే చోట ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చైన్మెన్లు ఆదాయానికి మించిన ఆస్తుల వివరాలను త్వరలో ఏసీబీకి అందజేయనున్నట్లు నవీన్‌కుమార్ తెలిపారు. కార్పొరేటర్లతో మాట్లాడుకొని బిల్డర్ల వద్ద అందిని కాడికి దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని చైన్‌మెన్‌లపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా..

గుడిగె శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

అమీర్‌పేట్, మార్చి 17 : యాదవుల సమస్యలు పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని యాదవ హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన గుడిగె శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన కమిటీ జాతీయ అధ్యక్షులు, యాదవ యుద్ధనౌక అవార్డు గ్రహీత మేకల రాములు యాదవ్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా యాదవులందరినీ ఏకతాటి పైకి తీసుకువచ్చి యాదవ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం

ఖైరతాబాద్, మార్చి 17: సీఐటీయూ అనుబంధ నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిమ్స్ సెక్యూరిటీ కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు, ఆధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వెంకటేశ్, ప్రవీణ్, డిప్యూటీ సెక్రెటరీగా శ్రీనివాస్, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఊర్మిళ బాలయ్య, నర్సింహ, లక్ష్మి, రాధిక, కోశాధికారిగా వెం కటేశ లను ఎన్నుకున్నారు. త్వరలోనే నూతన కమిటీతో కలిసి డైరెక్టర్‌ను కలుస్తామని, తమ దీర్ఘకాలిక సమస్యలను వివరిస్తామని అధ్యక్షుడు వెంకటేశ్ తెలిపారు. కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ ఐకమత్యంతో పోరాడాలన్నారు.

ఏబీవీపీ.. ఓయూ బంద్ పాక్షికం

● నిరసనలకు అనుమతి లేదని జారీ చేసిన సర్క్యులర్‌ను వెనక్కితీసుకోవాలని డిమాండ్

● విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఆర్ట్స్ కళాశాల వద్ద ఏబీవీపీ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 17 : ఓయూలో ఎలాంటి నిరసనలు, ఆందోళనలకు అనుమతి లేదంటూ అధికారులు విడుదల చేసిన సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తూ ఏబీవీపీ పిలుపునిచ్చిన యూనివర్సిటీ బంద్ సోమవారం పాక్షికంగా జరిగింది. పోలీసులు తెల్ల వారుజాము నుంచే ఏబీవీపీ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. హాస్టల్ గదుల్లోకి వచ్చి నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఆర్ట్స్ కళాశాల మూసివేసేందుకు యత్నించిన విద్యార్థి నేతలను సైతం పోలీసులు కళాశాల లోపలికి వచ్చి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, రక్షకులుగా ఉండాల్సిన పోలీసులు ప్రభుత్వ తొత్తులుగా మారి విద్యార్థుల గొంతును అణచివేయ చూస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థి వ్యతిరేకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖబర్దార్ అంటూ నినదించారు. ఉస్మానియా యూనివర్సిటీలో రాజ్యాంగ విరుద్ధమైన సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ఉద్యమాన్ని ఆపబోమని వారు పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి విద్యార్థి అనుభవించాలని, ఆ దిశగా తాము నిరంతరం పోరాడతామని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించాలన్నారు. ఓయూలో ప్రస్తుతం ఎమర్జెన్సీ తరహా పాలన సాగుతోందని మండిపడ్డారు. విద్యార్థులు సాధారణంగా బయట తిరిగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకొని ఓయూలో స్వేచ్ఛాయుత వాతావరణం నెలకొల్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జీవన్, హైదరాబాద్ నగర కార్యదర్శి పృథ్వితేజ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలి రాజు, ఓయూ అధ్యక్షుడు ధృహన్, శివశంకర్ తదితరులు ఉన్నారు.

అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా శ్వేతాయాదవ్

మాట్లాడుతున్న శ్వేతాయాదవ్

బొల్లారం,మార్చి 17: అఖిలభారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా బోయిన్‌పల్లికి చెందిన చిన్నాల శ్వేతాయాదవ్ ఎన్నికయ్యారు. సోమవారం బోయినపల్లిలోని తన నివాసంలో శ్వేతాయాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ వ్యాప్తంగా యాదవ మహాసభ మహిళా విభాగాన్ని బలోపేతం చేస్తాన్నారు. వైద్యురాలిగా విధులు నిర్వహిస్తూనే వెనుకబడిన యాదవ మహిళల్లో చైతన్యం తీసుకురావడమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీందర్‌యాదవ్, జాతీయప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం..

● బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహా

బీఆర్ఎస్ నాయకుడు రాజేందర్‌ను పరామర్శిస్తున్న ముఠా జయసింహా

చిక్కడపల్లి, మార్చి 17: పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహా అన్నారు. గాంధీనగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు తుడుం రాజేందర్‌కు ఇటీవల శస్త్రచికిత్స జరిగింది. అనంతరం గాంధీనగర్‌లోని తన నివాసంలో రాజేందర్ విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ముఠా జయసింహా సోమవారం తుడుం రాజేందర్‌ని పరామర్శించారు. ఆరోగ్యం పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆపదలో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలకు తమ వంతు సహా యం అందిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ముడారపు రాకేశ్‌కుమార్, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, శ్రీకాంత్,ఆకుల శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, వెంకటేశ్,వంశీ, ఆనంద్‌కుమార్, మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి తుడుం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

బన్సీలాల్‌పేట్, మార్చి 17 : బోలక్‌పూర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సోమవారం 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యార్థులందరూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ మంచాల శ్రీనివాసులు సూచించారు. టీచర్లంతా విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

త్వరలోనే కలుషిత నీటి సమస్యను పరిష్కరిస్తాం..

ఎన్‌బీటీ నగర్‌లో కలుషిత నీరు సరఫరా అవుతున్న ప్రాంతాలను పరిశీలిస్తున్న జలమండలి అధికారులు

బేగంపేట్, మార్చి 17: బేగంపేట డివిజన్ పాటిగడ్డ ఎన్‌బీటీ నగర్‌లో తాగునీరు కలుషితం, డ్రైనేజీ ఓవర్ ఫ్లో వంటి సమస్యలను ఇటీవల స్థానిక బీఆర్ఎస్ నాయకుడు, బస్తీ అధ్యక్షుడు శ్రీనివాస్, శేఖర్ ముదిరాజ్ సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తలసాని సమస్యలను పరిష్కరించాలని జలమండలి అధికారులను ఆదేశించారు. సోమవారం జలమండలి డీజీఎం ఆశిష్, జలమండలి ప్రకాశ్‌నగర్ డివిజన్ మేనేజర్ రామేశ్వర్ సమస్యలు తలెత్తుతున్న ప్రాంతాలను పరిశీలించారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.

NOTICE

Date: 13-03-2025
IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE-CUM-FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT KUSHAIGUDA
O.S.NO. 562 of 2016

BETWEEN:
M.Praveen Goud (Died per LRs) and others ...Plaintiffs

And
M.Pedda Narsimhulu and others ...Defendants

To
Smt. M.Pushpamma, W/o. M.Pedda Narsimhulu, R/o. Plot No. 21, Lakshmi Nilayam, Sai Sagar Enclave, Khanaguda, Thirumalgiri, Secunderabad. ...Defendant No. 7

Please take notice that the above named Plaintiffs filed the above suit for Partition